మార్చి 5న గిరిజన క్రీడా పాఠశాలకు ఎంపికలు

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 28: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మూడు క్రీడా పాఠశాలలు, హైదరాబాద్ బోయిన్‌పల్లి వాటర్ స్పోర్ట్స్ అకాడమీ క్రీడా పాఠశాలలో ఎంపిక కోసం ఆసిఫాబాద్ ఆదర్శ గిరిజన బాలికల పాఠశాల క్రీడా మైదానంలో మార్చి 5 న జిల్లాస్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకురాలు రమాదేవి బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో 4వ తరగతి చదువుతూ 1 సెప్టెంబర్ 2013 నుంచి 1 సెప్టెంబర్ 2015 మధ్యలో జన్మించిన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావచ్చని పేర్కొన్నారు. ఆసిఫాబాద్ ఆదర్శ బాలికల క్రీడాపాఠశాలలో 5, 6, 8వ తరగతుల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు జిల్లా క్రీడల అధికారిని మీనారెడ్డి సెల్ నంబర్ 9440 010453లో సంప్రదించాలన్నారు.

టీయూటీఎఫ్ మండల కమిటీ

దహెగాం, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలో బుధవారం టీయూటీఎఫ్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు శాంతకుమార్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నారాయణ, అధ్యక్షుడిగా జయేందర్, సహాధ్యక్షులుగా శివకుమార్, శారద, ప్రధాన కార్యదర్శిగా మహేశ్, సంయుక్త కార్యదర్శులుగా సదానందం, సాహితి, ఆర్థిక కార్యదర్శిగా తులసీరాం, కార్యదర్శులుగా వంశీ, శ్రీనివాస్, రాజేశ్, ఇందిర, సతీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మహిళలకు క్రీడా పోటీలు

రెబ్బెన, ఫిబ్రవరి 28: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్, మాదారంటౌన్‌షిప్‌లో మహిళలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాదారంటౌన్‌షిప్ లోని కమ్యూనిటీహాల్‌లో సోమవారం సాయంత్రం 4 గంటలకు, గోలేటిటౌన్‌షిప్ లోని జీటీసీవోఏ క్లబ్‌లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఆటల పోటీలు ఉంటాయని వెల్లడించారు. గోలేటి సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి మహిళా దిన వేడుకలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు గోలేటి జీఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-319447-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

GST 5% వర్తించును

91827 77676, 91827 77679

91827 77671, 91827 77677

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

- నూతన ఆవిష్కరణలు చేసిన విద్యార్థులు
- ప్రదర్శనలను తిలకించిన అధికారులు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ: శ్రీ చైతన్య పాఠశాలలో ప్రదర్శనలు తిలకిస్తున్న టౌన్ ఎస్‌హెచ్‌వో శంకరయ్య. పెంచికల్ పేట్: కస్తూర్బా లో విజ్ఞానమేళాను పరిశీలిస్తున్న ఎస్‌వో కవిత

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, ఫిబ్రవరి 28: కాగజ్‌నగర్ పట్టణంలోని విద్యాసంస్థల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్‌ఫేర్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా కాగజ్‌నగర్ టౌన్ ఎస్‌హెచ్‌వో శంకరయ్య హాజరై మాట్లాడారు. కుటుంబ వ్యవస్థ గురించి పిల్లలకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాధారేష్మీజయన్, అకడమిక్ డీన్ లింగాల శ్రీధర్, ప్రైమరీ ఇన్‌చార్జి మహిమాకుమారి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి హేమలత, ఏవో అవినాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మీనరసింహం మాట్లాడుతూ.. రామన్ ఫలితాన్ని నిత్యజీవితంలో వివిధ రంగాల్లో ఉపాయోగించుకుంటున్నామని తెలిపారు. ప్రొఫెసర్ శారద మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేశ్వర్, జనార్దన్, దేవేందర్, వెంకటేశం, రోజ్‌మేరి, కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలోచనకు రూపమే నూతన ప్రాజెక్టులు

పెంచికల్‌పేట్, ఫిబ్రవరి 28 విద్యార్థులకు వచ్చిన ఆలోచనలకు రూపమే వివిధ ప్రాజెక్టుల తయారీ అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల, కస్తూర్బా విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞానమేళా నిర్వహించారు. ముందుగా సైన్స్ పితామహుడు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, బడే సాయబ్, సుజాత, నగేశ్, కళావతి, లక్ష్మి, భారతి, శ్రీధర్, రమాదేవి పాల్గొన్నారు.

పాఠశాలల్లో సైన్స్‌ఫేర్

కాగజ్‌నగర్ టౌన్ , ఫిబ్రవరి 28: పట్టణంలోని జడ్పీఎస్ఎస్ , అరెగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెట్రోల్‌పంప్, ఆరెగూడ పాఠశాలల్లో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్‌పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్స్‌ఫేర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులు సైన్స్‌కు సంబంధించి ప్రయోగాలు, ప్రాజెక్టులను విద్యార్థులతో తయారు చేయించాలని సూచించారు. విద్యార్థులు సీవీరామన్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. అంతకు ముందు సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి , సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటరాజయ్య, పర్శ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు మామిడాల తిరుపతయ్య, రోజారమణి, కేశవ్, అనీస్‌హైమద్, అనిత, రాజేశం, రమేశ్, శారద, సీఆర్పీ తుకారాం తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ టౌన్: విద్యార్థుల ప్రయోగాలను పరిశీలిస్తున్న జిల్లా సైన్స్ అధికారి మధుకర్

పునశ్చరణ తరగతులు నిర్వహించాలి

- జిల్లా విద్యాశాఖాధికారి అశోక్

పాఠాలను బోధిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి అశోక్

తిర్యాణి, ఫిబ్రవరి 28:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించి అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం పునశ్చరణ (రివిజన్) తరగతులు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఉపాధ్యాయులకు సూచించారు. తిర్యాణి మండలంలోని గంభీరాపుపేట్, గుడిపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం సందర్శించారు. రూం టూ రీడ్ సంస్థ వారు అందించిన గ్రంథాలయ పుస్తకాలు, వర్క్ బుక్కులు, రీడింగ్ కార్నర్‌ను పరిశీలించారు. తెలుగు,ఆంగ్ల బాషలో విద్యార్థులు మంచి ప్రతిభ చూపడంతో అభినందించారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో పాల్గొన్నారు. సైన్స్ ప్రదర్శనలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. పదోతరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్ర పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరై అభ్యసన దీపికలను వినియోగించుకోవాలని సూచించారు. పదోతరగతి వార్షిక పరీక్షలు సమీస్తున్నందున సమయాన్ని వృథా చేయకుండా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విధుల్లో అలసత్వం వహించిన ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం అంజయ్య,రూం టూ రీడ్ సంస్థ జిల్లా, మండల ప్రతినిధులు జెన్నీఫర్, శ్రీనివాస చారి, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

వాంకిడి:విద్యార్థులను తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాస్, సిబ్బంది

వాంకిడి, ఫిబ్రవరి 28 : ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయి. నిమిషం నిబంధన అములులో ఉండడంతో అరగంట ముందు నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిచ్చారు. దీంతో దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు ముందస్తుగా పరీక్ష సెంటర్‌కు చేరుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద వాంకిడి సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో 201 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 14 మంది గైర్హాజరయ్యారు. 187 మంది హాజరైనట్లు సీఎస్ దుర్గం జ్ఞానేశ్వర్ తెలిపారు. ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఎస్ఐ విక్రమ్ సందర్శించారు. ఏఎన్ఎం మేఘన, డీవో గణపతి, సిట్టింగ్ స్క్వాడ్, సిబ్బంది ఉన్నారు.

కౌటాలలో..

కౌటాల, ఫిబ్రవరి 28: కౌటాల జూనియర్ కళాశాలలో 24 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సీఎస్ బాలకిషన్ రావు తెలిపారు. మొత్తం 375 మంది విద్యార్థులకు గాను 24 మంది గైర్హాజరు కాగా 351 మంది పరీక్షలు రాసినట్లు వెల్లడించారు. డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ దౌలత్ తదితరులు పర్యవేక్షించారు.

దహెగాంలో..

దహెగాం, ఫిబ్రవరి 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 134 మంది విద్యార్థులకు గాను 8 మంది గైర్హాజర్హై, 142 మంది పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపాల్, సీఎస్ అమరేందర్ తెలిపారు. ఎస్ఐ సనత్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.

తిర్యాణిలో..

తిర్యాణి, ఫిబ్రవరి 28: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు సీఎస్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌రావు తెలిపారు. మొత్తం 247 మంది విద్యార్థులకు గాను 223 మంది హాజరు కాగా 24 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ శ్యాంమూర్తి, డీవో సరస్వతి పర్యవేక్షించారు.

కెరమెరిలో..

కెరమెరి, ఫిబ్రవరి 28: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 145 మందికి గాను 141 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ పరశురాములు, డీవో సునీల్ కుమార్ తెలిపారు. పోలీసు బందోబస్తు నడుమ ఇన్విజిలేటర్లు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించినట్లు చెప్పారు.

రెబ్బెనలో..

రెబ్బెన, ఫిబ్రవరి 28: రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 554 మంది విద్యార్థులకు గాను 529 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 25 మంది గైర్హాజరయ్యారని సీఎస్ పాగిడి ప్రకాశ్, డీవో మహేశ్వర్ తెలిపారు.

కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్ టౌన్ ,ఫిబ్రవరి 28: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వివేకానంద, వసుంధర జూనియర్ కళాశాలల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష జరగగా విద్యార్థులు గంట ముందే కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఆయా సెంటర్ల సిబ్బంది విద్యార్థులను పరిశీలించిన అనంతరం పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. మాస్ కాపీయింగ్ జరుగకుండా సిట్టింగ్ స్క్వాడ్ పర్యవేక్షించారు. కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



తిర్యాణి: పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

ముసలమ్మ శివాలయ కమిటీ ఎన్నిక

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 28: కర్జెల్లిలోని ముసలమ్మ శివాలయం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా నికాడి గణేశ్, అధ్యక్షుడిగా చౌదరి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంగ్‌గా వాగుమారి వైకుంఠం, ప్రధాన కార్యదర్శిగా బుజాడి రాజు, కోశాధికారిగా చౌదరి సంతోష్, ఉపాధ్యక్షుడిగా జునుగరి మోహన్, సహాయ కార్యదర్శులుగా చౌదరి రంగన్న, నాయిని తిరుపతి, మీడియా ఇన్‌చార్జి గా శివాజిరాజా, సలహాదారులుగా చౌదరి నారాయణను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సాయం అందిస్తున్న అగ్రీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

కౌటాల, ఫిబ్రవరి 28: మొగడ్‌ధగడ్ గ్రామానికి చెందిన ఎల్ములే తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని అగ్రి ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు బుధవారం బాధిత కుటుంబానికి రూ.1,00,504 ఆర్థిక సహాయం అందించారు. ఇందులో కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎంప్లాయీస్ రూ.81,004, ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని ఎంప్లాయీస్ రూ.18,600 అందించారు. ఇక్కడ కాగజ్‌నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్, ఆసిఫాబాద్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేందర్, ఉపాధ్యక్షుడు అనిల్, వెంకటేశ్, సత్యవన్, తిరుపతి, రాజేందర్, నరేశ్, ప్రవీణ్, ప్రేంసాగర్ ఉన్నారు.

రైతులకు అవగాహన

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, ఫిబ్రవరి 27: కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం, ఆరేగూడెంలో మంగళవారం వ్యవసాయ అధికారులు పర్యటించి రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడుత డబ్బులను త్వరలో ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయనుందని చెప్పారు. దీని కోసం రైతులందరూ ఈ-కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. కాగజ్‌నగర్ మండలంలో 492 మంది రైతులు ఈ-కేవైసీ చేసుకోవాల్సి ఉందన్నారు. రైతులు ఏఈవోల వద్ద, మీసేవ సెంటర్‌లో ఈ-కేవైసీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో రోహిణి, ఎంపీటీసీ కుమార్, రైతులు పాల్గొన్నారు.

యువత సేవాలాల్ బాటలో పయనించాలి

లింగాపూర్, ఫిబ్రవరి 28: గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ శ్రీ సేవాలాల్ బాటలో యువత పయనించాలని మహారాష్ట్ర పొరాదేవి ఆలయ పూజారి, సంత్ రామారావ్ మహరాజ్ మనమడు బాబూ సింగ్ మహరాజ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని జగదాంబదేవి ఆలయంలో సేవాలాల్ జయంతి ముగింపు వేడుకల్లో భాగంగా బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరూ మద్యానికి, మాంసానికి దూరంగా ఉండాలని, అధ్యాత్మిక మార్గంలో నడవాలని హితబోధ చేశారు. భక్తులందరూ వచ్చే నెల 8 నుంచి సేవాలాల్ మహరాజ్ దీక్షలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి మంగులాల్ , భక్తులు పాల్గొన్నారు.

అయోధ్యకు బయల్దేరిన రామ భక్తులు

కాగజ్‌నగర్ టౌన్ , ఫిబ్రవరి 28: పట్టణంలోని 500 మంది రామ భక్తులు బుధవారం రాత్రి కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో అయోధ్యలోని రామ మందిరానికి దర్శించుకునేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ భక్తులను ప్రత్యేక రైలులో సాగనంపారు.

భక్తి శ్రద్ధలతో సంకష్టహర చతుర్థి

ఆసిఫాబాద్‌టౌన్, ఫిబ్రవరి 28: సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ గణపతి దేవాలయంలో ఆర్చకులు శ్రీనివాసశర్మ, ఒజ్జల శిరీష్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకునికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, ఏకాదశ ఉపనిశత్తులు, పుష్పార్చన, మంగళహారతి నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. రాత్రి 9.30 గంటలకు చంద్రోదయం అనంతరం భక్తులు ఉపవాస దీక్షలను విడిచారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి తుకారాం భట్

మాట్లాడుతున్న జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. సిద్ధార్థ

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 28: మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం భట్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, గిరిజన అభివృద్ధి, విద్యాశాఖ, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్రంభీమ్ ఆసిఫాబాద్‌ను పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలు 57 వేల 362 మంది ఉన్నారని, వీరందరికీ వ్యాక్సినేషన్ ఇవ్వాలని తెలిపారు. పల్స్ పోలియో వ్యాక్సినేషన్‌కు జిల్లాలో 672 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 78 మంది సూపర్వైజర్లను నియమించడంతో పాటు 22 మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో వ్యాక్సినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మార్చి 3న వ్యాక్సినేషన్ చేయించుకోని పిల్లలకు 4, 5 తేదీల్లో ప్రతి ఇంటిని సందర్శించి వ్యాక్సిన్ అందించడం ద్వారా 100 శాతం కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఐసీడీఎస్, ఐకేపీ, మెప్మా, తదితర సిబ్బంది సమన్వయంతో కార్యక్రమానిన విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, విద్యాశాఖ పరీక్షల కమిషనర్ ఉదయ్‌బాబు, ఇమ్యునైజేషన్ అధికారి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే అభివృద్ధి పనుల్లో జాప్యం

- ఎంపీపీ డుబ్బుల నానయ్య
- మండల సర్వసభ్య సమావేశంలో అధికారులపై ఆగ్రహం

మాట్లాడుతున్న ఎంపీపీ డుబ్బుల నానయ్య

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 28: అధికారుల నిర్లక్ష్యంతోనే గ్రామాల్లో పనులు జరగడం లేదని ఎంపీపీ ప్రజాప్రతినిధులు, ఆరోపించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల మండలాధికారులు నివేదికలను చదివి వినిపించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సమాచారం ఎందుకివ్వడం లేదని జడ్పీటీసీ డుబ్బుల శ్రీదేవి అధికారులను ప్రశ్నించారు. ఎంపీపీ మాట్లాడుతూ మండలాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, రైతు వేదికల్లో దొంగలు పడినా పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ఏవో రామకృష్ణని ప్రశ్నించారు. పాఠశాలల్లో సమస్యలపై ఎంఈవో సోమయ్యను వివరణ కోరారు. డబ్బా-ధరంపెల్లి పాఠశాల అద్దె భవనంలో కొనసాగుతుందని, రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించినా విద్యాధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరు కావడం లేదని మండిపడ్డారు. ఏఎన్ఎంలు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వర్తిస్తున్నారా అని హెల్త్ సూపర్‌వైజర్ ఇందిరా గాంధిని ప్రశ్నించారు. ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం చేయడంపై ఈజీఎస్ అధికారులను నిలదీశారు. రెండు నెలల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదో అధికారులు సమాచారం చెప్పాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజ్‌గౌడ్, ఎంపీడీవో ప్రసాద్, జడ్పీటీసీ డుబ్బుల శ్రీదేవి, కోఆప్షన్ సభ్యుడు నాజీం హుస్సేన్, ఎంఈవో సోమయ్య, ఏవకో రామకృష్ణ, ఏఈ రవీందర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శంకరమ్మ, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో వేముల మల్లేశ్

తిర్యాణి, ఫిబ్రవరి 28: పంచాయతీ కార్యదర్శులు బాధ్యతా యుతంగా పని చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో వేముల మల్లేశ్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. క్లోరినేషన్ కార్యక్రమాలను విధిగా చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కూలీకి పని దినాలు, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. కూలీల సంఖ్యను పెంచి, నాణ్యతతో పనులు చేయించి రూ.200 పైగా కూలి పొందేలా చూడాలన్నారు. ఎన్ఎన్ఎంఎస్ ద్వారా ప్రతి పని ప్రదేశం నుంచి హాజరు పట్టిక ఫొటోలు తీసి ఎప్పటికప్పుడు పంపించాలని ఆదేశించారు. నర్సరీల్లో మొక్కల మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నర్సరీల్లో పెరిగే మొక్కలు ఎండ తీవ్రతకు దెబ్బతినకుండా షేడ్‌నెట్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జూన్‌లోగా మొక్కలు అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. విధుల్లో ఏమాత్రం అలసత్వం వహించినా శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీవో సుధాకర్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో శాకీర్‌ఉస్మానియా, ఈసీ రజిత, పంచాయతీ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చూడాలి



మండల ప్రత్యేకాధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో, తహసీల్దార్

కెరమెరి, ఫిబ్రవరి 28: గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణారావు, తహసీల్దార్ దత్తు ప్రసాదరావు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి రోజూ ప్రజలకు తాగునీరు అందేలా చూడాలన్నారు. పైపులైన్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించి, నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలని సూచించారు. గ్రామాలోని నర్సరీల్లో మొక్కలు సురక్షితంగా పెరిగేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్ సంతోష్ కుమార్, మండల నోడల్ అధికారి ప్రకాశ్, ఎంపీవో అమ్జాద్, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.